# 4

# యేసు హృదయమునుండి మనకు

యేసు చనిపోయి తిరిగి లేచినందున, మరియు ఆయన దేవుని కుమారుడు, ప్రభువు మరియు క్రీస్తు[1] అను స్థానమును కలిగియున్నందున ఆయనకు సర్వాధికారము యియ్యబడెను. ఆ అధికారము ప్రస్తుత కాలమునకు ఎట్లు విస్తరించును. సంఘము ఆరంభించినప్పుడు, సువార్త విన్నవారు యేసుతో తొలి అనుభవమును కలిగియున్నవారినుండి లేదా యేసు చేత తర్ఫీదు పొందినవారినుండి సువార్త వినియుండాలి (లూకా 1:1–3; హెబ్రీయులకు 2:3, 4 చూడు). అందువలన వారు యేసు కోరుకొన్నవాటినే చేయుచున్నామని ఎరిగి సురక్షితంగా ఉన్నారు. యేసుతో ఉంటూ, మాట్లాడుతూవున్న సాక్షులనుండి మనము యిరువది శతాబ్దాల దూరం ఉన్నాం గనుక నేడు మనము యేసు అధికారము క్రింద ఉన్నామని ఎట్లు రూఢి పరచుకొనగలము?

ఈ ప్రశ్నతో నిమిత్తములేదని దానికి జవాబు చెప్పకుండానే అనేకులు తప్పించుకొన్నారు. సంపూర్ణ సత్యమందు విశ్వసించనందున కొందరు అలా చెప్పుదురు. విశ్వాస విషయమై హేతువు చెప్పవలసిన అవసరము లేదు గనుక ఈ ప్రశ్నతో పనిలేదని మరికొందరు ఆలోచించుదురు. మొదటి గుంపువారు సంపూర్ణ సత్యమనేదేది లేదు అనేది మాత్రమే సంపూర్ణ సత్యము అని అంటారు గనుక వారు పరస్పర వైరుద్యములను ఎదుర్కొందురు. సర్వసాధారణమైన సత్యమును గురించి మరియు దేవుడు, క్రీస్తు మరియు బైబిలు మతమును గురించి సంబంధము కలిగియున్న ప్రత్యేక సత్యమును వారికి బోధించవలసిన అవసరం ఉంది. తమలో ఉన్న నిరీక్షణను గురించి హేతువడుగు ప్రతివానికి క్రైస్తవులు జవాబు చెప్పవలెనను బోధను (1 పేతురు 3:15) రెండవ గుంపువారు పట్టించుకొనలేదు. మనము ఆరాధించు విధముగా ఎందుకు ఆరాధిస్తున్నాము? క్రొత్తనిబంధన ఏమని బోధిస్తున్నది?

## ఆయన అప్పగించిన అధికారము

పేతురు యేసే క్రీస్తని ఒప్పుకొనిన ఒప్పుకోలు విషయమై మత్తయి 16:19లో యేసు స్పందించారు. ఈ ఒప్పుకోలుకు ఫలితముగా, యేసు పేతురునకు ఈలాగు చెప్పెను, "… నీవు భూలోకమందు దేనిని బంధించుదువో అది పరలోకమందును బంధింపబడును, భూలోకమందు దేనిని విప్పుదువో అది పరలోకమందును విప్పబడును" రెండు అధ్యాయముల తరువాత, ఏమైతే బంధించబడునో మరియు విప్పబడునో అది పరలోకమందును బంధింపబడును మరియు విప్పబడును అనే అధికారము మొత్తము పండ్రెండు మంది గుంపునకు విస్తరించ బడెను. యేసు మొత్తము గుంపు అంతటితో మాట్లాడుచున్నాడని మత్తయి 18:1 మనకు చూపించుచున్నది. 18:18నందు పేతురునకు 16:19నందు యేమైతే ఆయన చెప్పెనో అదే సంగతిని వారందరికి చెప్పెను: "భూమి మీద మీరు వేటిని బంధింతురో, అవి పరలోకమందును బంధింపబడును; భూమి మీద మీరు వేటిని విప్పుదురో, అవి పరలోకమందును విప్పబడునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను."

NASB ఇంగ్లీష్ అనువాదము "బంధింపబడను"[2] అను గ్రీకు పదమును అని సరిగా అనువదించెను. మత్తయి 16:19 మరియు 18:18 ఈ రెండునందు ఖచ్చితమైన అనువాదము అపొస్తలులకు యివ్వబడిన అధికారమును గూర్చిన కీలకమైన వాస్తవమును అర్థము చేసుకొనుటకు సహాయము చేయును. అపొస్తలుల యొద్దకు వస్తున్న ప్రశ్నలను తీర్మాణించుటకు స్వాతంత్ర్యమును యేసు వారికి యిచ్చుటలేదు. అట్టి చర్య అపొస్తలులకు యేసు కంటె ఎక్కువ అధికారమును యిచ్చియుండేది. ఏది బంధించవలెనో లేదా విప్పవలెనో నిర్ణయించుటకు ఆయన వారికి విడిచి పెట్టినట్లయితే, మరొకటి లేకుండ వారు ఏమైతే చెప్పుచున్నారో దానిచే ఆయన బంధించబడి యుండెడివాడు, వారు చెప్పుచున్నది తప్పు అయినప్పటికిని కూడ. మేలు కొరకై, మూలమైయున్న గ్రీకునందు ఈ లేఖన భాగము యొక్క భాష యేసు అపొస్తలులకు ఎట్లు ముందుకు వెళ్ళవలెనో నిర్ణయించు అధికారమును ఇయ్యిలేదు గాని ఇంతక్రితమే యేమైతే నిర్ణయించబడెనో దానిని చట్టము చేయు అధికారము ఇవ్వబడెనని స్పష్టము చేయుచున్నవి. ఆ అధికారము వారిలో ఉన్నది కాదు, గాని వారికి ఇవ్వబడెను. పరలోకము ఏదైతే నిర్ణయించెనో దానిని మాత్రమే వారు అందింతురు.

ఈ ప్రక్రియ ఎట్లు పనిచేసెనో పౌలు యొక్క రచనలయందు మనము చూడగలము. గలతీయులకు 1:11, 12నందు, ఆయన తన బోధ తనతో పుట్టుకొని వచ్చినది కాదని నొక్కి చెప్పెను, "సహోదరులారా నేను ప్రకటించిన సువార్త మనుష్యుని యోచన ప్రకారమైనది కాదని మీకు తెలియచెప్పుచున్నాను. మనుష్యుని వలన దానిని నేను పొందలేదు, నాకెవడును దాని బోధింపలేదు గాని యేసు క్రీస్తు బయలుపరచుటవలననే అది నాకు లభించినది." అందుచేతనే అతడు వారికి ప్రకటించిన సువార్త నుండి తొలగిపోవద్దని సహోదరులకు ఆయన నొక్కి చెప్పెను. గలతీయులకు 1:8నందు ఆయన ఈలాగు చెప్పెను, "మేము మీకు ప్రకటించిన సువార్త కాక మరియొక సువార్తను మేమైనను పరలోకమునుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించిన యెడల అతడు శాపగ్రస్తుడవును గాక."

బంధించుటకు మరియు విప్పుటకు గల అధికారము తనకు అనుగ్రహించబడెనను పౌలు యొక్క విశ్వాసము 2 కొరింథీయులకు 5:20నందు స్పష్టముగా తెలియపరచబడెను, అక్కడ తననుతాను ఈలాగు పేర్కొనెను, "దేవుడు మా ద్వారా వేడుకొనినట్టు మేము క్రీస్తుకు రాయబారులము." ఈ సందర్భములో, క్రైస్తవులందరు దేవుని సువార్తను యితరులతో పంచుకొనుచున్న ప్రాముఖ్యతపై పౌలు తన దృష్టిని కేంద్రీకరించుట లేదు; మిగత లేఖన ములు ఆ సత్యమును చెప్పుచున్నవి (మత్తయి 28:19, 20; 2 తిమోతి 2:2 చూడు). పౌలు యిక్కడ చెప్పుకొనినది యేమైయున్నదనగా, అతడు దేవుని తరుపున మాట్లాడుచున్నాడు. అది ప్రభువు ద్వారా తెలియజేయబడిన అధికారము మరియు వర్తమానమునకు అతడు ఒక కొలువైయున్నాడు. సమస్త అధికారముగల ప్రభువు మాటలను అందించువాడుగా పౌలు ఉన్నాడు.

## ఆయన హామీ యిచ్చిన అధికారము

అధికారముగా ఆమోధించిన యేసు బోధలను చేయుచున్నారని ఎట్లు ఖచ్చితముగా పౌలు మరియు యితర అపొస్తలులు చెప్పగలరు? దీనికి జవాబు యేసు తన శిష్యులకు యోహాను 14-16లో నమోదు చేసిన యేసు చివరి మాటలయందు కనిపించును. ప్రత్యేకించి ఈ

వచనములను గమనించుము:

> నేను మీయొద్ద ఉండగానే యీ మాటలు మీతో చెప్పితిని. అదరణకర్త, అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును (యోహాను 14:25, 26).
>
> నేను మీతో చెప్పవలసినవి ఇంకను అనేక సంగతులు కలవు గాని యిప్పుడు మీరు వాటిని సహింపలేరు. అయితే ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వ సత్యములోనికి నడిపించును, ఆయన తనంతట తానే యేమియు బోధింపక, వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును. ఆయన నావాటిలోనివి తీసికొని మీకు తెలియజేయును గనుక నన్ను మహిమ పరచును. తండ్రికి కలిగినవన్నియు నావి, అందుచేత ఆయన నావాటిలోనివి తీసికొని మీకు తెలియ జేయునని నేను చెప్పితిని (యోహాను 16:12–15).

ఈ లేఖన భాగము యేసు అధికారము మనలకు ఎట్లు వర్తించునో అర్థము చేసుకొనుటకు సహాయము చేయును. ఆత్మ సమస్త విషయములను అపొస్తలులకు తెలియజేయును (14:26). యేసు వారికి చెప్పిన సంగతులను వారికి ఆత్మ జ్ఞాపకముచేయును, అట్లు చేయక పోతే వారు మరచిపోవవచ్చును (14:26). ఆత్మ వారిని “సర్వసత్యము” లోనికి నడిపించును, యేసు తన సువార్త పరిచర్యలో వారికి చెప్పనివాటిని సయితము తెలియజేయును, ఎందు చేతననగా యింకను వారు “వాటిని సహింపలేరు” (16:12, 13). ఈ జ్ఞానము వారికి రావలెను. ఎందుచేతననగా సమస్త అధికారము గలవాడైన యేసునుండి యేమైతే వినెనో ఆత్మ వారికి తెలియజేయును (16:12, 13). చివరిగా, ఆత్మ కుమారునివి యేమైయున్నవో మరియు వాటిని అపొస్తలులకు వెల్లడి చేయును మరియు అందించును (16:15).

ఈ ప్రక్రియ క్రొత్త నిబంధనయందలి అనేక లేఖన భాగములలో, మిక్కిలి గమనించదగినది. 1 కొరింథీయులకు 2:9–13, ఎట్లు పనిచేసెనో మనము చూడగలము. కొరింథీ సంఘమునందలి భేదముల సమస్యను ఆయన ఎదుర్కొని యుంటుండగా, పౌలు లోక సంబంధమైన మానవ జ్ఞానము పట్ల సభ్యుల యొక్క ప్రేమని ఖండించెను (1 కొరింథీయులకు 1:18–2:5).[3] తన కుమారుని మానవ పాపముల కొరకై మరణించుటకు పంపినప్పుడు మానవ స్థాయికి జ్ఞానముగానున్న వాటిని దేవుడు చెయ్యలేదని పౌలు ప్రత్యేకించి చెప్పుచున్నాడు. ఖచ్చితముగా, యూదులు ఆయన ప్రణాళికను ఆటంకముగా పరిగణించిరి, మరియు గ్రీకులు దానిని వెర్రితనముగా పరిగణించిరి (1 కొరింథీయలకు 1:23).[4] అయితే పౌలు ఇది జ్ఞానము కలిగించుటకు మరియు జ్ఞానము కలిగించక పోవుటకు మధ్య వైరుధ్యము కాదని స్పష్టముగా నొక్కి తెలియజేసెను, గాని దేవుని జ్ఞానమునకు మరియు మానవ జ్ఞానమునకు వైరుధ్యము కలదని చెప్పెను. ఆయన 1 కొరింథీయులకు 2:6, 7నందు ఈ వైరుధ్యమును స్పష్టముగా తెలియజేసెను:

> పరిపూర్ణులైనవారి మధ్య జ్ఞానమును బోధించుచున్నాము. అది యీ లోక జ్ఞానము కాదు, నిరర్థకులై పోవుచున్న యీ లోకాధికారుల జ్ఞానము కాదుగాని, దేవుని జ్ఞానము మర్మమైనట్టుగా బోధించుచున్నాము; ఈ జ్ఞానము మరుగైయుండెను. జగదుత్పత్తికి ముందుగానే దీనిని దేవుడు తన మహిమ నిమిత్తము నియమించెను.

ఎట్లు పౌలు దైవికమైన జ్ఞానమును పొందెను? ఈ ప్రశ్నకు సమాధానమును ఆయన

1 కొరింథీయులకు 2:9-13నందు యిచ్చెను. (1) ఆయన మరియు యితర అపొస్తలులు ప్రకటించిన సంగతులను వారు ఎరిగియున్నారు. ఎందుచేతననగా "దేవుడు వాటిని తన ఆత్మవలన బయలుపరచియున్నాడు" అని పౌలు చెప్పెను (10 వచనం). (2) ఆత్మచే బయలు పరచబడిన సత్యములు నమ్మదగినవి, ఎందుచేతననగా అవి "దేవుని సంగతులు" (ఆలోచనలు)నుండి పుట్టెను (11 వచనం). (3) పౌలు మరియు యితరులు ఈ బయలు పరచిన సంగతులను "ఆత్మ నేర్పు మాటలతో పొందియుండిరి" (13 వచనం). (4) అందుచేత, అపొస్తలులు బోధించినప్పుడు దేవుని దగ్గరనుండి ఉద్భవించిన వాటిని తెలియజేయుచున్నారు (12, 13 వచనాలు).

ఈ ప్రక్రియ మత్తయి మరియు యోహాను లేఖన భాగములతో సరిపడును. పౌలు తననుండి లేదా యితర అపొస్తలులనుండి[5] ఉద్భవించిన బోధను బోధించుట లేదు. అయితే, ఆయన అధికార పూర్వకముగా మాట్లాడుచున్నాడు. ఎందుచేతననగా, అధికారము ఆయనకు యియ్యబడెను (మత్తయి 16:19; 18:18 చూడు). దేవుని ఆత్మవలన నేర్చుకొనినదానిని ఆయన బోధించాడని అన్నాడు, దేవుని ఆత్మ వర్తమానముయొక్క నిర్దుష్టతను వాగ్దానం చేసెను (యోహాను 14-16). పౌలు 1 థెస్సలొనీకయులకు 2:13నందలి ఆయన సందేశమును గూర్చి నమ్మకమును తెలియజేయును.

> ఆ హేతువు చేతను, మీరు దేవుని గూర్చిన వర్తమాన వాక్యము మావలన అంగీకరించినప్పుడు, మనుష్యుల వాక్యమని యుంచక అది నిజముగా ఉన్నట్టు దేవుని వాక్యమని దానిని అంగీకరించితిరి గనుక మేమును మానక దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము. ఆ వాక్యమే విశ్వాసులైన మీలో కార్య సిద్ధి కలుగజేయుచున్నది.[6]

## ముగింపు

యేసు తన అధికారమును తాను ఎంపిక చేసుకొనిన వర్తమానికులకు అప్పగించెను. మరియు పూచీయిచ్చెను. ఆ వర్తమానికులు తన బోధలను మరచిపోకుండునట్లు లేదా దానిని అన్వయించుటలో తప్పులు చేయకుండగను పరిశుద్ధాత్మను పంపించుటచే, ఆయన నిశ్చయపరచెను. యిది ఎట్లు నేడు మనము ఆయన యొక్క అధికార పూర్వకమైన బోధను కలిగియున్నామని మనకు హామి యిచ్చును? ఈ ప్రశ్నకు పౌలు ఎఫెసీయులకు 3:3-5నందు జవాబు చెప్పెను. దేవుని సంకల్పము యొక్క మర్మము[7] ఆయనకు దేవుడు బయలుపరచిన సంగతులనే కలిగితినని మరియు అట్లు బయలుపరచిన సంగతులనే ఆయన వ్రాసెనని ఎఫెసీయులకు ఆయన జ్ఞాపకము చేయుచున్నాడు. ఆయన వ్రాసిన దానిని వారు చదువునప్పుడు, వారు "క్రీస్తు మర్మమును గూర్చి, నాకు కలిగిన జ్ఞానము గ్రహించుకొనగలరు. ఈ మర్మమిప్పుడు ఆత్మ మూలముగా దేవుని పరిశుద్ధులగు అపొస్తలులకును, ప్రవక్తలకును బయలుపరచబడియున్నట్టుగా పూర్వకాలమందు మనుష్యులకు తెలియపరచబడలేదు" (4, 5 వచనాలు). యిట్లు వ్రాయుటచే బయలుపడిన దానిని శాశ్వతమైన దానిగా చేసెను; యేసు ప్రత్యేకముగా ఎంపిక చేసుకొనిన వర్తమానికులకు పరిశద్ధాత్మ ద్వారా ఆయన అనుగ్రహించిన అదే సందేశమును నేడు పరిశుద్ధత్మ ద్వారా ఆయన అనుగ్రహించిన అదే సందేశమును నేడు మనము చదువగలము. క్రొత్త నిబంధనలో, అపొస్తలులు యేమైతే కలిగియుండిరో దానినే మనము కలిగియున్నాము. యేసు మనము యెరుగవలనని కోరిన సత్యమును నేర్చుకొనుటకు

మరల, మరల చదువ గలుగు రూపములో కలిగియున్నాము.

దీని అర్థము యేమైయున్నదనగా మనము విశ్వాసించునది మరియు చేయు దానికొరకైన అధికారము లేఖనములయందు ఉన్నది. యేసు బైబిలులో ఉన్నాడు గనుక ఆయన అధికారము కలిగియున్నాడని మేము చెప్పుటలేదు. బైబిల అధికారము కలిగియున్నది ఎందుచేతననగా అది యేసు యొక్క వాక్యమైయున్నది[8] గనుక, అని మేము చెప్పుచున్నాము. ఆయన ప్రభువు, పరలోకమందున్న మరియు భూమిమీదను సమస్త అధికారము కలిగినవాడైయున్నాడు (మత్తయి 28:18). యేసు రూపాంతరము చెందినప్పుడు పరలోకమునుండి ఒక స్వరము అపొస్తలులకు చెప్పియుంటుండగా, మనుము "ఆయన మాట వినవలెను" (మత్తయి 17:5).

బైబిలు దేవుని అధికారముచే ఆయన వాక్యమై యుంటుండగా, మనము లేఖనములను ఎంతో తీవ్రముగా తీసుకోవలెను. బైబిలు బోధకు మనము కలుపరాదు మరియు తీసివేయరాదు, గాని దేవుడు ఉద్దేశించిన ప్రకారము దానిని అన్వయించుకొనవలెను.

---

సూచనలు

[1]మత్తయి 28:18; అపొస్తలుల కార్యములు 2:36; రోమీయులకు 1:4; ఫిలిప్పీయులకు 2:9–11; హెబ్రీయులకు 1:1–4 చూడు. [2]వాక్యము యొక్క రెండు భాగములయందు గ్రీకు సంక్షేపంగా ఉన్నది, రెండింటి యందును రెండు క్రియా పదములు ఉపయోగించెను. మొదటిది (*estai*), ఉండు (*eimi*) అను పదమునకు క్రియా రూపకము. ఈ క్రియ "బంధించు" మరియు "విప్పు" (*dedemonon and lelumenon*) అను రెండు పదముల ఉత్తమ అసమాపక క్రియతో కలిసి ఉంది. గ్రీకు భాషయందు గతములో జరిగిన పని వర్తమాన కాలములో కూడ కొసాగుతున్నట్టుగా నుండును. అక్షరార్థముగా, ప్రతి పదమున ప్రాధాన్యతనిచ్చిన, ఈ వాక్యమును ఈలాగు అనువదించ వచ్చును, "నీవు భూలోకమందు దేనినయినను బంధించాలంటే, అది ఇదివరకే పరలోకమందు బంధించబడియుండాలి, నీవు భూలోకమందు దేనినయినను విప్పాలంటే, అది ఇదివరకే పరలోకమందు విప్పబడియుండాలి." [3]"జ్ఞానమునకు" గ్రీకు పదము *sophia* గ్రీకు సంస్కృతిలో సోఫియ అను ఆలోచన ప్రత్యేకించి ప్రాముఖ్యమైనది, ఇది ప్లాటో మరియు అరిస్టాటిల్ వంటి ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తత్త్వవేతలను అందించెను. ఈ కారణమును బట్టి, గ్రీసు దక్షణ ప్రాంతములో నివసించు కొరింథీయులు జ్ఞానముకొరకై ఆశను కలిగియున్నారని తెలియుటలో ఆశ్చర్యమేమియు లేదు. [4]ఆటంకము (stumbling block) అను పదము *skandalon* అను గ్రీకు పదము నుండి అనువదించబడెను ఈ పదమునుండియే "స్కాండిల్" అను ఆంగ్ల పదము వచ్చెను. "వెఱ్ఱితనము" అను పదము మోరియన్ అను గ్రీకు పదమునుండి వచ్చెను. ఈ పదమునుండియే "మోరాన్" అను ఆంగ్ల పదము వచ్చెను. యూదులు సువార్త సందేశమును ఆటంకముగాను మరియు గ్రీకులు వెఱ్ఱితనముగాను ఆలోచించిరి అని పౌలు చెప్పుచున్నాడు. ఎందుచేతననగా మానవ జ్ఞానము యొక్క స్థాయిలకు సంబంధించి ఇది అర్థము లేనిది. అయితే, యెషయా 55:8, 9 మరియు 1 కొరింథీయులకు 1; 2నందలి మిగతా పౌలు వాదనను చూడుము. [5]ఈ వచనమునందలి "మనము" మరియు "మనకు" అను పదములను గమనింపుము. దేవుని ఆలోచనా బయల్పాటును తాను ఒక్కడే పొందియున్నాడని పౌలు చెప్పుటలేదు, గాని అట్లు పొందిన గుంపులో తాను ఒకడనని చెప్పుచున్నాడు. ఈ వివరణ యోహాను 14–16 అధ్యాయం యొక్క బోధతో సమన్వయము కలిగియున్నది. అక్కడ యేసు అపొస్తలులందరిని ఒక గుంపుగా వారికి కావలసిన బయల్పాటును పొందుదురని వారికి వాగ్దానము చేసెను. పౌలు సంపూర్ణమైన అపొస్తలుడా, కాదా అని కొందరు ప్రశ్నింతురు? మత్తయి 16 మరియు 18నందు లేదా యోహాను 14–16నందలి మాటలు పలుకబడినప్పుడు అపొస్తలులతో అక్కడ లేడు. అప్పుడు, ఎట్లు ఈ మాటలు ఆయనకు వర్తించును? పౌలునకు అవి వర్తించునని స్పష్టముగా తెలియజేయుచున్నాడు. ఎందుచేతననగా ఆయన ప్రత్యేకముగా అపొస్తలుడుగా ఎంపిక చేయబడెను. మరియు అందుచేత పేతురు, యాకోబు మరియు యోహానువలె అంతే అధికారముగల వర్తమానికుడై యున్నాడు. పౌలు యేసుతో కలిసి జీవించ లేదు. అదే సమయములో పేతురు మరియు యితరులు నడచిరి. అయితే, ఆయన మార్పునొందిన తరువాత, అన్యులకు అపొస్తలుడుగా పనికి నియమించబడెను (అపొస్తలుల కార్యములు 9:1–19; 26:16–18). అపొస్తలులు పొందిన అవే ఆశీర్వాదములను మరియు అనుగ్రహించబడిన అదే అధికారమును ఆయన పొందెను. [6]1 థెస్సలొనీకయ మరియు 1 కొరింథీ ఈ రెండును సాధారణముగా పౌలు యొక్క తొలి రచనలుగా గుర్తించబడెను, సిలువ వేయబడిన యిరువది సంవత్సరముల లోపే వ్రాయబడినవి. సామాన్యంగా గుర్తిస్తారు. క్రైస్తవ

విమర్శకులు కొందరు క్రొత్త నిబంధన రచనలు దేవుని ప్రేరేపణచే వ్రాయబడెను, వృత్తాంతము యొక్క ప్రాథమికమైన సంగతుల చుట్టు వృద్ధి చెందిన ఆచారములలో భాగముగా తరువాత అభివృద్ధి చెందెనను ఆలోచన చేపట్టిరి. 1 థెస్సలొనీకయులకు 2:13 మరియు 1 కొరింథీయులకు 2:19-13వంటి లేఖనముల వంటివి తొలి క్రైస్తవ బోధకులు తమ తొలి బోధలలో భాగముగా దైవ ప్రేరేపణగల సందేశమును పొందియుండిరని అర్థము చేసుకొనునట్లు చూపించుచున్నవి. [7]మర్మము అను పదము "మిష్టిరియన్" (musterion) అను గ్రీకు పదమునుండి అనువాదము చేయబడెను. ఏదైతే ఒకప్పుడు మర్మముగా ఉండిపోయెనో అది ఆత్మ ద్వారా దేవునిచే బయలుపరచబడెనని పౌలు చెప్పెను. [8]క్రొత్త నిబంధన కాలములవరకు యేసు ప్రత్యక్షము కాలేదు. గనుక ఆయన అధికారము పాత నిబంధనకు వర్తించునా అని కొందరు ప్రశ్నించ వచ్చును Norman Geisler ఈ విధముగా వ్రాసెను, "యూదుల లేఖనములు దైవావేశమువలన కలిగిన దేవుని వాక్యములని యేసు నిజముగా బోధించిన యెడల, ఆయనచే దృఢపరచబడిన దైవికమైన అధికారమును బట్టి పాతనిబంధన వ్రాత రూపకముగా యివ్వబడిన దేవుని బయల్పాటైయుందని స్థాపించవచ్చు. దైవికమైన అధికారముపై పాతనిబంధన దేవుని బయల్పాటు రచనైయున్నదని పేర్కొనబడెను" (Norman Geisler, *Christian Apologetics* [Grand Rapids, Mich.: Baker Book House, 1976], 353-54).